

ఎమ్మెల్యే పట్నం సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులు, కార్యకర్తలు

## కొడంగల్‌లో కాంగ్రెస్ ఖాళీ

◆ బీఆర్‌ఎస్‌లో చేరిన 250మంది కోస్గి నాయకులు, కార్యకర్తలు

కోస్గి, అక్టోబర్ 31: కొడంగల్ నియోజకవర్గంలో రోజురోజుకూ కాంగ్రెస్ పార్టీ కనుమరుగుతున్నది. మంగళవారం కోస్గి మున్సిపాలిటీలో కోనేర్ సాయప్ప, వెంకట్‌నర్సింహులు ఆధ్వర్యంలో 250మంది ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఏన్‌ఆర్‌ఈజీఏస్ స్టేట్ డైరెక్టర్ నాగులపల్లి ప్రతాప్‌రెడ్డి, కౌనిలర్లు శ్రీను, బాలేశ్, మున్సిపల్ అధ్యక్షుడు రాజేశ్, నాయకులు తదిదరలు పాల్గొన్నారు.

## అధికారులు సమన్వయంతో పనిచేయాలి

◆ కలెక్టర్ శ్రీహర్ష



కానుకుర్తి చెక్‌పోస్టు వద్ద మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట టౌన్, అక్టోబర్ 31: అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని కలెక్టర్ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని కలెక్టరేట్‌లో ఎస్ఎస్‌టీ, ఎఫ్ఎస్‌టీ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ ఎన్నికలను సజావుగా నిర్వర్తించాలన్నారు. ఎన్నికల్లో చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరుగకుండా ఉండేందుకు, రాజకీయ పార్టీలు నిబంధనలు ఉల్లంఘించకుండా చూసేందుకు ఎన్నికల సంఘం సీ విజిల్ యాప్‌ను ప్రవేశపెట్టిందన్నారు. సీ విజిల్ యాప్ ద్వారా ప్రతి పౌరుడు తమ దృష్టికి వచ్చిన ఉల్లంఘన తెలుపవచ్చన్నారు. సీవిజిల్‌కు ఫిర్యాదు అందిన 100 నిమిషాల్లో ఎన్నికల విభాగం అధికారులు సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటారన్నారు. ప్రతివాహనం క్షుణ్ణంగా తనిఖీ చేసి ప్రతిదీ వీడియో తీయాలన్నారు. సమావేశంలో ఎస్‌డీసీ రాజేందర్‌గౌడ్, అధికారులు నరేందర్, కన్యాకుమారి తదితరులు పాల్గొన్నారు.

### నిరంతరం పర్యవేక్షించాలి

ఎస్ఎస్‌టీ బృందంలో ఉండే ప్రతి వాహనానికి జీపీఆర్ఎస్ ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ శ్రీహర్ష ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూంను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో ఎస్ఎస్‌టీ, ఎఫ్ఎస్‌టీ, ఎంసీసీ బృందాలు తిరుగుతుంటాయని, వాటి పరిశీలన నిమిత్తం వాహనాల్లో జీపీఆర్ఎస్ ఏర్పాటు చేయాలన్నారు. కంట్రోల్ రూంకు, సీవిజిల్‌కు వచ్చే ఫిర్యాదులకు వెంటనే స్పందించి దగ్గరలో ఉన్న బృందాలను అప్రమత్తం చేయాలన్నారు. ఎస్‌డీసీ రాజేశ్వర్ గౌడ్, కంట్రోల్ రూం సిబ్బంది పాల్గొన్నారు.

### వసతులు ఏర్పాటు చేయాలి

నారాయణపేట టౌన్, అక్టోబర్ 31: ఎన్నికల సందర్భంగా పోలింగ్ స్టేషన్లలో అన్ని వసతులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ శ్రీహర్ష ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని మార్కెట్ లైన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. పోలింగ్ స్టేషన్‌లో విద్యుత్ సదుపాయం, తాగునీరు, మరుగుదొడ్లు, ఫ్లోరింగ్, ర్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు.

### కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

దామరగిద్ద, అక్టోబర్ 31: మండలంలో ఏర్పాటు చేసిన కానుకుర్తి చెక్‌పోస్టును కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళవారం ఆకస్మిక తనఖీ చేశారు. వాహనాల రాకపోకల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కర్ణాటక రాష్ట్రం నుంచి వచ్చే వాహనాలను తనఖీ చేయాలని, ఇక్కడి నుంచి వెళ్ళే వాహనాలను కూడా తనిఖీ చేయాలని సూచించారు. డబ్బులు, వస్తువులు అక్రమ రవాణా కాకుండా వాహనాలను పరిశీలించారు. అంతకంటే ముందు మద్దెలబీడులో ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ బూతును పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమంలో తెలంగాణ నెంబర్‌వన్

◆ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి సతీమణి స్వాతిరెడ్డి


◆ పేటలో బీఆర్‌ఎస్ నాయకుల విస్తృత ప్రచారం



పేటలో కరపత్రం పంపిణీ చేస్తూ ఓటు అడుగుతున్న స్వాతిరెడ్డి

నారాయణపేట, అక్టోబర్ 31: తెలంగాణ రాష్ట్రం సంక్షేమంలో దేశంలోనే నెంబర్‌వన్ స్థానంలో నిలిచిందని ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి సతీమణి స్వాతిరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని 10వ వార్డులోని కుర్వగేరి, చాకలిగేరిలో ఇంటింటి ప్రచారం చేశారు. మహిళలు రంగు రంగుల పూలతో బతుకమ్మను పేర్చి ముందుకు సాగగా ఇంటింటి ప్రచారం జోరుగా కొనసాగింది. ఇంటింటికీ వెళ్లి బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమాన్ని వివరిస్తూ మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి 9ఏండ్లుగా పట్టణంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశారని, మరింత అభివృద్ధి చెందాలంటే మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జ్యోతి, కౌన్సిలర్లు మేఘా కులకర్ణి, శిరీష, రాజేశ్వరి, నారాయణమ్మ, అనిత, మాజీ కౌన్సిలర్ విజయలక్ష్మి, బీఆర్‌ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు శ్రీపాద్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకేంద్రంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకుడు శివరాంరెడ్డి



మరికల్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న జెడ్పీ వైస్ చైర్ పర్సన్ తదితరులు



ఉల్లిగుండంలో ప్రచారం చేస్తున్న ఎంపీటీసీ కిషన్‌రావు



### కోయిలకొండలో విస్తృత ప్రచారం

కోయిలకొండ, అక్టోబర్ 31: మండలంలో బీఆర్‌ఎస్ నాయకులు మంగళవారం విస్తృత ప్రచారం చేశారు. కోయిలకొండ, ఇబ్రహీంనగర్, చౌదర్‌పల్లితండా, నల్లవెల్లి, తదితర గ్రామాల్లో నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాజేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### జోరుగా ఎన్నికల ప్రచారం

నారాయణపేట టౌన్, అక్టోబర్ 31: పట్టణంలో మంగళవారం బీఆర్‌ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం జోరుగా కొనసాగింది. పట్టణంలోని 8, 12, 13, 15, 18 తదితర వార్డుల్లో కౌన్సిలర్ గురులింగం, బీఆర్‌ఎస్ నాయకులు శివరాం రెడ్డి, వెంకట్రాములు, కార్తీక్, సుభాశ్, ప్రతాప్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. గడపగడపకు వెళ్లి బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని తెలియజేస్తూ, బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేను గెలిపించాలని కోరారు.

### బూత్ కమిటీ సభ్యుల ప్రచారం

దామరగిద్ద, అక్టోబర్ 31: మండంలోని అన్ని గ్రామాల్లో బీఆర్‌ఎస్ బూత్ కమిటీ సభ్యులు మంగళవారం కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఉల్లిగుండంలో బూత్ కమిటీ సభ్యులతోపాటు ఎంపీటీసీ కిషన్‌రావు ఇంటింటికీ తిరిగి ఓటు అభ్యర్థించారు. కందెన్‌పల్లి, మండల కేంద్రంలో బూత్ కమిటీ సభ్యులు ఇంటింటికీ తిరిగి బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉలిగుండం వెంకటేశ్, శివరాజ్ పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్‌ను గెలిపించాలి

మరికల్, అక్టోబర్ 31: తెలంగాణలో అమలవుతున్న ప్రజా సంక్షేమ పథకాల అమలుకు బీఆర్‌ఎస్‌ను మరోసారి గెలిపించుకోవాలని జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ గౌని సురేఖరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని 11,12,13 వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడారు. కార్యాక్రమంలో వైస్ ఎంపీపీ రవికుమార్, సర్పంచ్ గోవర్ధన్, ఎంపీటీసీ గోపాల్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు తిరుపతయ్య, యూత్ అధ్యక్షుడు రాజేశ్, నాయకులు బసంత్, రామస్వామి, కొండారెడ్డి, కృష్ణయ్య, నర్సింహులు, జగదీశ్ పాల్గొన్నారు.

### కాంగ్రెస్‌కు ఓటేస్తే అధోగతే..

ధన్వాడ, అక్టోబర్ 31: కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే అభివృద్ధి ఆధోగతి పడుతుందని ధన్వాడ సర్పంచ్ చిట్టెం అమరేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండలంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టిన ఎస్.ఆర్‌రెడ్డిని అధిక మోజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### పేట మండలంలో..

నారాయణపేట రూరల్, అక్టోబర్ 31: పేట మండలంలోని పేరపళ్లతండా, అప్పిరెడ్డిపల్లి, జాజాపూర్‌తోపాటు తదితర గ్రామాల్లో మంగళవారం బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ఓటర్లకు వివరించారు. కార్యక్రమంలో తిరుపతినాయక్, నారాయణరెడ్డి, వెంకటప్ప, కనకప్ప సుభాన్ రెడ్డి, విశ్వనాథ్, బాలప్ప తదితర నాయకులు పాల్గొన్నారు.



కోయిలకొండలో ప్రచారం చేస్తున్న నాయకులు



ధన్వాడలో ఇంటింటి ప్రచారం చేస్తున్న సర్పంచ్ తదితరులు

## జాతి సమైక్యతకు పునరంకితులమవ్వాలి

◆ ఎస్పీ యోగేశ్ గౌతమ్

నారాయణపేట, అక్టోబర్ 31: జాతి సమైక్యతకు పునరంకితమై మాతృదేశానికి మనవంతు సేవ చేయడమే స్వాతంత్ర్య సమరయోధులకు మనమిచ్చే నిజమైన నివాళి అని ఎస్పీ యోగేశ్ గౌతమ్ అన్నారు. జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా మంగళవారం పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు.

### అమరుల త్యాగాలను స్మరించుకోవాలి

ప్రతిఒక్కరూ అమరుల త్యాగాలను స్మరించుకోవాలని ఎస్పీ యోగేశ్ గౌతమ్ అన్నారు. పోలీస్ అమరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. పోలీసులతోపాటు యువకులు 21యూనిట్ల రక్తదానం చేశారు. ఎస్పీ అభినందించి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

## ఎస్.ఆర్ రెడ్డితోనే మండలం సాధ్యం

కోయిలకొండ, అక్టోబర్ 31: మండలంలోని గార్లపాడ్ నూతన మండలంగా రాజేందర్‌రెడ్డి కృషితో ఏర్పాడబోతుందని నారాయణయపేట బీఆర్‌ఎస్ సమన్వయకర్త రవీందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆభంగపట్నంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గతంలో అసెంబ్లీలో గార్లపాడ్ మండలం గురించి ఎమ్మెల్యే ప్రస్థావించారని, గార్లపాడ్‌ను మండలకేంద్రం చేసేందుకు ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి ప్రభుత్వానికి సిఫారసు చేశారని వెల్లడించారు. 10 పంచాయతీలతో ఏర్పాటయ్యే మండలంలోని ప్రతి పంచాయతీ బీఆర్‌ఎస్‌కు అఖండ మెజార్టీ అందించి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు మాధవిరెడ్డి, ఆంజనేయులు, గిరిధారి నాగయ్య, హన్మంతు, శ్రీనివాస్‌రెడ్డి, భీంరెడ్డి, శ్రీపాదరావు, దయాకర్‌రెడ్డి, రాంరెడ్డి, హోబ్యానాయక్, శ్రీహరిగౌడ్, రమేశ్, రామకృష్ణ పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్‌కు మద్దతు తెలుపుతున్న వివిధ గ్రామాల నాయకులు